# దేవుని రాజ్యము

## The Kingdom of God

## ఉపోద్ఘాతము

## Introduction

ఏ గ్రంథమునైనను చదువువారు తమ పూర్వపు అభిప్రాయములచే బలముగా ప్రభావితము చేయబడి దానిని వ్యాఖ్యానించుదురు. కొందరు తమ అభిప్రాయాలను గ్రంథములలో గల అంశములతో సమ్మేళనము చేయుదురు. అయినను అనేకులు తమ తప్పుడు వాఖ్యానములను పాఠముపై రుద్దుటకు మార్గమును కనుగొందురు. ఉదాహరణకు, బైబిలు పఠనములోనే ఈ వింతధోరణి అగుపడును. బైబిలును గూర్చిన వ్యాఖ్యానములన్నియు దేవుని వాక్యముపై యితరుల అభిప్రాయములు తప్ప మరివేరేవికావు. మనము కలిగియున్న చాలా అభిప్రాయములు వేరేవికావు. మనము కలిగియున్న చాలా అభిప్రాయములు యితరులచే నాటబడినవి గనుక అనేకులు, యితరుల నమ్మకములతో ముందుగా ఏర్పరుచుకున్న అభిప్రాయములతోనే, బైబిలును ఎల్లప్పుడూ వ్యాఖ్యానించుదురని గ్రహించవచ్చును.

అనేక సార్లు బైబిలు బోధకులు మరియు సువర్తికులు తమ వ్యాఖ్యానాన్ని, వ్రాయబడిన వాక్యముతో పరిశీలించమని సవాళ్ళు చేయుదురు. అయినప్పటికిని, అది తప్పుడు వ్యాఖ్యానపద్ధతిని ఎల్లప్పుడు తొలగించజాలదు. ఉదాహరణకు, భోధకుని ఉపదేశము, బైబిలులోనున్న ప్రాథమిక, అంశము విషయంలో పొరపాటుతో కూడినదైతే, తాము ఋజువుపరచు పాఠ్యభాగము సంధర్భానుసారముగా తప్పుగానున్నను, అనేకసార్లు వారికి అనుకూలముగా నుండును. గనుక, బైబిలు అంశమును గూర్చి మనము ముందుగా కలిగియున్న అభిప్రాయములే మన నమ్మకము గనుక, మన విశ్వాసముగూర్చి మనము జాగరూకత వహించాలి. ఇంకొక మాటలో చెప్పవలెనన్న, ఏ విషయమునుగూర్చియైనను సంగ్రహించబడిన వాటిని మనము చదివినప్పుడు, వాటిని గూర్చి మనము అంతకు ముందు కలిగియున్న నమ్మకములు, వాటిని వ్యాఖ్యానించుటకు బలముగా ప్రభావితము చేయును.

బైబిలు అంశమునుగూర్చి మనలో ప్రతిఒక్కరము మన అభిప్రామయమును ప్రకటించుటకు ప్రయత్నించినట్లైతే, అది మనలో ప్రతిఒక్కరికి మంచిదేమో. ఇతరుల విశ్వాసమును మనము గ్రుడ్డిగా అంగీకరించకుండా అది మనలను కాపాడును. అర్ధవంతముగా బైబిలును పఠించుటలో అది మనకు తోడ్పడును. మనమ అంశములను కనుగొనకపోయినట్లైతే, మరల క్రొత్తగా దేవుని వాక్యము పఠించుటకు ప్రయత్నించుదుమని ఆశిద్దాము. మనలో అనేకులు క్రొత్తగా బైబిలును ఈ రీతిగా పఠించుట అవసరము.

ఈ పాఠముల రచయిత, దేవుని రాజ్యము నిత్యమైనదని, అది ఉండెను, ప్రస్తుతమున్నది. మరియ నిరంతరము ఉండునని నమ్మును. ఇది బైబిలు యొక్క అంశముకాదు. గాని దేవునిరాజ్యము అను భావన, అంశమును బలపరుచును లేక సరియైన అంశమును అంగీకరించు విషయములో మనలను ప్రోత్సాహించుటకు పూర్వపరాలుగా ఉండును. హెబ్రీ 2:10లో చెప్పబడినట్లుగా " అనేక కుమారులను మహిమకు తెచ్చుట" యే యేసు క్రీస్తు ద్వారా దేవుడు చేయు పనికి ముఖ్యాంశమైయున్నది. ఏ రాజ్యము సృష్టింపబడక పూర్వము నుండెనో, ఆ నిత్యరాజ్యములో మనము దేవుని కుమారులుగా నుండునట్లు సృష్టించబడితిమి. బోధకులందరు తమ పాఠములను, మౌఖికముగా ప్రకటించినను లేక వ్రాతపూర్వకముగా వ్రాసినను, ఆయా విషయములను తమ ముందరి అభిప్రాయమును బట్టి సిద్దపరుచుకుందురు. గనుక వరుసక్రమములో వివరించు ఈ రచయిత, "యేసుక్రీస్తు అనేక కుమారులను మహిమకు తెచ్చుట" యనునది బైబిలు అంశమని, తన ముందరి అభిప్రాయమును కలిగియున్నారు. ఈ పూర్వ సిద్ధాంతము నుండి పాఠములు అన్నియు వ్రాయబడియున్నవి.

దేవుని సంకల్పానికి సంబంధించి, ఆయన నిత్యరాజ్యముతో చేర్చబడిన నూతనపరిధినిగూర్చి చూపించుటయే ఈ వరుసక్రమము పాఠములో మా ఉద్దేశమై యున్నది. దేవుని కుమారులనే అంతస్తుతోను కలిగిన ప్రజలతో ఈ నూతన పరిధి నిర్మాణమైనది. ఈ సంకల్పానుసారముగా, దేవుడు యేసుక్రీస్తుకు సంబంధించి, ఆయన శీలముయొక్క గుణలక్షణములు మరియు వ్యక్తిత్వమును, మనము అభివృద్ధి చేసుకొనగలుగు సామర్థ్యంతోనే మనలను సృజించెను.

బైబిలులో వివరించబడిన రాజ్యమొకటిగలదు. అది దేవునికి చెందిన రాజ్యము. అ రాజ్య సరిహద్దులు భూపరముల వ్యాపించియున్నది. దేవుని చిత్తమునకు తమ్మునుతాము లోబరుచు కొనినవారు ఆ రాజ్యపౌరులు. దాని ప్రజలు మహిమాన్వితమైన జీవితమును ఆనందించుదురు. ఆ జీవితము, ఈ లోకము గతించిపోయిన తరువాత కూడా యుగాంతంలేనిదైయుండును గనుక, అది "నిత్యజీవము" అయి వున్నది.

దేవుని రాజ్యమును యిప్పుడు పాలించుచున్న దైవికమైనరాజు యేసుక్రీస్తు. ఆయన సింహాసనము పరలోకమందున్నది. పందొమ్మిదివందల సంవత్సరములకు పూర్వము ఇశ్రాయేలు దేశమందు భౌతికముగా జన్మించి, యేసు మానావాళికి ప్రత్యక్షమాయెను. దేవుడు కలిగియుండు జీవమెట్టిదో మానవులు గ్రహించునట్లుగా యేసు, దేవుని స్వభావలక్షణములను బయలుపరచెను. దైవత్వం శరీరధారియై ప్రత్యక్షమగుటవలన దేవుని రాజ్య పౌరుల జీవనియమము వెల్లడాయెను.

ఈ రీతిగా వెలిగింపబడుట ద్వారా మనము, మన అసాధారణ సామర్థ్యాన్ని, గ్రహించి దానిని కలిగి యుందము. గనుక దేవుడు మానవాళిని సృష్టించుటకు కారణమైన ఆయన ఉద్దేశమును నెరవేర్చుకొనగలము.

దేవుని రాజ్యము ఆత్మసంబంధమైనది. అయినను, ఒక భౌతిక రాజ్యమునకు కావలసిన మౌళిక అంశములను అది కలిగియున్నది. ముందుగా ప్రస్తావించినట్లు, దేవునిరాజ్యము, ఒక సరిహద్దును, పౌరులను, సంస్కృతిని లేక నాణ్యమైన జీవితమును కలిగియున్నది. దేవుని కుమారులు అనుసరించు జీవనియమములోనే ఈ నియమము వివరించబడినది. భౌతిక రాజ్యము వలెనే, ఒక సార్వభౌముని లేక రాజును అది కలగియున్నది.

ఈ పఠనము ఆరు భాగములుగా విభజింపబడినది. మొదటి భాగములో, దేవుని స్వభావమును గూర్చి చదివెదము. దేవునిగూర్చి మనము మాట్లాడునపుడు, ఆయన సృష్టికర్తయని, మానవుని, విశ్వమును ఆయనే సృజించెననియు భావింతుము. కాలము నిత్యత్వము అను భావమును గూర్చియు, మానవుని సృజించుటలోని దేవుని ఉద్దేశమును గూర్చియు చర్చింతుము. అంతేకాదు, దేవుడు, మొదటి మానవుడైన ఆదామును రూపొందించిన విధము, మనుష్యులందరిని సృష్టించిన ఆయన ఉద్దేశమునకు అనుగుణమైనదని చూడగలము. చివరగా, యేసు వ్యక్తపరిచిన జీవము, దేవుని రాజ్యములోని ఏకైక జీవితవిధానమనియు చూపించెదము. తత్ఫలితముగా, పరలోకరాజ్యములో కుమారులుగా నుండునట్లు సృష్టించబడిన మానవాళికి, యేసుయొక్క జీవమే జీవనియమమని ప్రకటించెదము.

సాతాను జోక్యమునుబట్టి మనము, మన సృష్టికర్తనుండి దూరమౌటకు మానవునిపాత్రలో జరిగిన పొరపాటును గూర్చి రెండవ భాగమందు చూపెదము. అట్లే, సాతాను స్వభావము, మానవుని కొరకైన దేవుని సంకల్పమునకు విరోధమైన వాని కార్యములును తెలుపబడును. పాపము, మరణము, అను భావములను లేఖనానుసారముగా నిర్వచించి, లోకము అను స్థితిలోని శక్తికి లొంగిపోయిన మానవుని గూర్చి వివరించెదము.

మూడవ భాగమును దేవుని సృష్టితోను, మానవ విశేషకమైన దేవుని రాజ్యముతోను ప్రారంభింతుము. వేరే విధముగా చెప్పవలెననిన, బైబిలు తెలియజేయు కాలారంభముతో, వేరొక ఈ పఠనము ప్రారంభింతుము. భూమి మీద దేవుని రాజ్యములో ఆదాము హవ్వలు ప్రథమ పౌరులు. దేవదూతలుగా, కాని, మరమనుషులుగా కాని, దేవుడు వారిని సృష్టించక, దేవుని కుమారుల పాత్రవహించునట్లు సృష్టించినందున, తమ సొంత యిష్టమును నెరవేర్చుకొను అవకాశము దేవుడు వారికిచ్చెను. దురదృష్టవశాత్తు వారు దేవుని చిత్తమునే తమ జీవ మార్గముగా ఎన్ను కొనక, తమ సొంతచిత్తమునే వారు నెరవేర్చుకొనువారైరి.

మూడవ భాగములో మిగిలిన పాఠములు, మానవుని ఆత్మీయస్థితి, అతని ఆత్మీయస్థాయిని ఎట్లు నిర్ణయించుచుననునదియు, మానవప్రమేయమైన దేవుని రాజ్యమును కొనసాగించుటకు దేవుడెట్టి విధానము అనుసరించినదియు చూపించును. యేసుక్రీస్తు అను మెస్సీయ వచ్చి, దేవుని సంకల్పమునకు తుదిరూపం ఇచ్చువరకూ దేవుడు భూమిపైనున్న మానవాళితో ఆయా ప్రత్యేక సంధర్భములలో (చరిత్ర) సవరింపుతో వ్యవహరించెను. ఉదా:- దేవునికి విశ్వాసులైన ప్రజలు, ఒకప్పుడు "క్షీణించిపోవు జాతి" (విశ్వాసహీనులు) కాబోవుచుండగా. దేవుడు అబ్రాము అనే విశ్వాసిని ఎన్నుకొని, అబ్రాహాము అని అతనికి తిరిగి నామకరణచేసి, ఒక ప్రత్యేక జనాంగమును వృద్ధిచేసెను. ఇశ్రాయేలీయులే ఆ జనాంగము. బైబిలులో పాతనిబంధన భాగమని చెప్పబడు ముప్పదితొమ్మిది పుస్తకములలో ఆ చరిత్ర వ్రాయబడినది. దేవుని కుమారుడైన యేసు క్రీస్తు శరీరధారిగా జన్మించుటకు నాల్గు వందలయేండ్లకు పూర్వమే ఈ చరిత్ర ముగియుచున్నది.

పాత నిబంధన గ్రంథములో ఒక భాగమును ప్రవచన గ్రంథములని వ్యవహరింతుము. రోమా సామ్రాజ్యకాలమందు యేసుక్రీస్తు లోకములోనికి వచ్చుటను ప్రకటించు ప్రవచనాలు, ఈ పుస్తకములలోని నాల్గవ భాగమందు ఆలోచింతుము. భూమిపై తన రాజ్యమును కొనసాగించుటకును, అన్యులు అనబడు ఇతర జాతులకు సువార్త ప్రకటించు సాధనముగా నుండుటకును, దేవుడు కొంతకాలము ఇశ్రాయేలీయులను కొనసాగించి, అన్యులు అనబడు ఇతర జాతులకు సువార్త ప్రకటించుటకు వినియోగించుకొనెనని, ఈ ప్రవచనముల ద్వారా గ్రహించెదము. అట్లే, తన భౌతిక జననమునకు ముందు, వందలాది, సంవత్సరములకు పూర్వమే తనను గూర్చి ప్రవచించిన ప్రవచనములను, క్రీస్తు ఎట్లు నెరవేర్చెనో చూపుటకు బైబిలులోని క్రొత్తనిబంధన భాగమును ఉపయోగింతుము. చివరగా, ప్రవచనాల ప్రకారము ఇశ్రాయేలీయులు యేసుని ఎట్లు సిలువవేసినారో, వారి చెడ్డ క్రియను, నమ్మకముగానున్న విశ్వాసులను నీతిమంతులుగాతీర్చుటకు దేవుడు ఎలాగు వినియోగించెనో చూపెదము. ఆయన రక్తమునందలి విశ్వాసముగల మానవులందరి నిమిత్తము, సంపూర్ణుడైన క్రీస్తు మరణము, దేవునికి పాపపరిహారార్థబలియాయెను. మృతులలో నుండి దేవుడు లేపెను మరియు, తన రాజ్యముపై ఆయనకు అధికారమునిచ్చెను.

క్రీస్తునందు విశ్వాసులకొరకు ఒక నూతన ఆత్మీయపరిధి ఎట్లు రూపొందింపబడినదో ఐదవ భాగమందు చూపెదము. దేవునియందు, కొన్ని బోధలయందును, మరియు కొన్ని ఆశీర్వాదములయందు మనకున్న విశ్వాసమును బట్టి మన కొరకే నూతనపరిధి పెంపొందును. పాపపరిహారార్థబలిగా, యాజకునిగా, రాజుగా యేసు మనకెచట పరిచర్యచేయునో, "క్రీస్తునందు" అను స్థితిలోనికి మానవులను దేవుడు లోకములోనుండి ఎట్లు పిలుచునో చూపెదము.

“ ’పిలువబడుట” అనునది సంఘం అను మాటకు మూల భావము. కావున, సువార్త పిలుపు అంగీకరించిన వారు క్రీస్తు సంఘమైయున్నారు. మనమే బయటకు పిలువబడినవారము. క్రీస్తులోని కృపాభరితమైన ఆశీర్వాదములు క్రైస్తవులకు ఆరోగ్యకరమైన మానసిక వాతావరణమును కలుగజేయును. పరిశుద్ధపరచబడుటకు ఇవి మనకు తోడ్పడును. మనము దేవుని నిత్యరాజ్యము లోనికి “సాంఘీకీకరణము” (Socialize) చేయబడుదుము.

చివరి భాగమయిన ఆరవభాగములో “యుగాంతశాస్త్రము” (escatology) అను బైబిలు భావమును విశదీకరింతుము. యుగాంతశాస్త్రము అనగా మానవుని భైతికమరణము, తదుపరి సంగతులను గూర్చి తెలియజేయుదము. ఆదాము నందు యుక్తవయస్సునకు వచ్చియున్న మానవులు భూమిమీద నీతి, పరిశుద్ధతలుగల జీవితము జీవించుట అసాద్యమాయెను. అందువలన భౌతికమరణము, మృతుల పునరుత్థానము, తీర్పు అనువాటితో దేవుడు క్రైస్తవుల నాశీర్వదించును. దేవుని రాజ్యములో పౌరులుగానుండుటకనర్హులని తీర్పు తీర్చబడినవారు, ఎట్లు నరకశిక్ష పొందెదరో, నిర్దోషులును, విశ్వాసులును, ఎట్లు నిత్యజీవమును, దేవుని రాజ్యమును స్వతంత్రిచుకొనెదరో చివరి పాఠములు తెలియజేయును.

దేవునిరాజ్యమును గూర్చి ఈ రచనను చదివే పాఠకులకు కొన్ని సంగతలను గూర్చి ఆక్షేపణములు కలుగుట సహజమే, మరి ముఖ్యముగా బైబిలు అంశమును గూర్చి ఆక్షేపణములు కలుగుట సహజమే. మరియు ముఖ్యముగా బైబిలు అంశమును గూర్చి విభిన్న సిద్ధాంతములను కలిగినవారును, ఈ వరుసక్రమ పాఠములను చదివిన పాఠకులు, అంశమును గూర్చి రచయిత యొక్క భావనను, పరీక్షకు నిలిచిన మూలవాక్యము ద్వారా పరిశీలించాలని జ్ఞాపకము చేసుకొనుడి. అదే సమయములో ఒక ముఖ్యమైన అంశమును గూర్చి లేక పరీక్షకు నిలిచిన మూల వాక్యమును గూర్చి హేతువును బట్టి, సవరించు ఆవశ్యకతను జ్ఞాపకము చేసుకొన వలెను. బైబిలు యొక్క ముఖ్యమైన అంశములను గూర్చి గంభీరముగా నేర్చుకొన బోవు ప్రతి ఒక విద్యార్థి ముందుగాని లేక తరువాతగాని వ్యక్తిగత సూత్రమును లేక విశ్వాసమును పెంపొందించుకొని, ఇతరుల అభిప్రాయములను వింటూ, అన్నిటికి పైగా దేవుని వాక్యానుసారముగా మన ముందరి అభిప్రాయాలను సవరించుటకును ఇష్టపడుదము. ఎక్కువ మారులు హేతువు లేకుండనే మనుష్యులు బైబిలును పలురకాలుగా వ్యాఖ్యానించుదురు. బైబిలు అంశమును గూర్చి భిన్నమైన భావముతో మనము వ్యాఖ్యానము చేయదలుచుటయే ఒక కారణముగా ఉన్నది. దేవుని వాక్యము వ్రాయబడిన విధానమునకు ఈ భిన్నమైన వ్యాఖ్యాన పద్ధతులు అడ్డుగా వచ్చినవని కొంతమంది నిందించుట దుఃఖకరముగా నున్నది. అందువలన బైబిలు పఠించుట మానివేతురు.